# విశాఖవైపు ఐటీ చూపు

- 9న ఐబీఎం బృందం రాక
- కేంద్రం ఏర్పాటుచేసే అవకాశం
- అదొస్తే 50దాకా ఖాయం!
- ఐటీ నిపుణుల అంచనా
- ఏయూతో మైక్రోసాఫ్ట్ ఒప్పందం
- ప్రారంభానికి విప్రో సిద్ధం



విశాఖపట్నం - న్యూస్‌టుడే

ఐటీ దిగ్గజాల చూపు విశాఖపట్నంవైపు మళ్లిందా? ఇప్పటి దాకా ఒకటి అరా కంపెనీలతో సరిపెట్టుకున్న ఈ సాగర తీరం ఐటీ హబ్‌గా మారనుందా? ఒక్కొక్కటిగా వస్తున్న కంపెనీలతో నగరం రూపురేఖలు మారనున్నాయా? అవుననే అనిపిస్తోంది. ఇటీవలి పరిణామాలను చూస్తుంటే... మాంద్యం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఒక్కసారిగా ఐటీ దిగ్గజాలన్నీ ఈ నగరంవైపు దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. ప్రపంచ ఐటీ రంగంలో పెద్ద కంపెనీగా భావించే ఐబీఎం విశాఖలో తన కేంద్రాన్ని ప్రారంభించే ఆలోచనతో ఉంది. ఈ నేపథ్యంలోనే వాతావరణం, మౌలిక వసతులు, మానవ వనరుల లభ్యత, ఇక్కడి ఐటీ రంగం పరిస్థితిని అంచనావేసేందుకు అమెరికా నుంచి ఆ సంస్థకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం ఈ నెల 9న విశాఖ వస్తోంది. ఒక్క ఐబీఎం వస్తే దాని వెంట కనీసం 50 ఐటీ కంపెనీలైనా విశాఖ బాట పడతాయని నిపుణులు భావిస్తున్నారు. మరో అగ్రశ్రేణి ఐటీ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఆంధ్ర విశ్వవిద్యాలయంతో మానవ వనరుల అభివృద్ధికి సంబంధించి ఈ నెల 12న కీలకమైన అవగాహనా ఒప్పందం (ఎంఓయూ)కుదుర్చుకోనుంది. ఇక దేశీయ అగ్రశ్రేణి ఐటీ కంపెనీ కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమైంది.

మాంద్యం బారి నుంచి ఐటీ రంగం కోలుకుంటున్న నేపథ్యంలో విశాఖలోని ఐటీ సెజ్‌లలో నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. కంపెనీలూ ఈ నగరం పట్ల ఆసక్తి చూపుతుండటంతో మరో ఒకటి రెండు సంవత్సరాలు గడిచేసరికి ఐటీ రంగంలో విశాఖ అత్యంత కీలకంగా మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఐబీఎం రాక కీలక మలుపు!

ఐబీఎం రావడం విశాఖ ఐటీ రంగంలో కీలకమైన మలుపుగా భావిస్తున్నారు. ఇంతవరకూ విదేశాలకు చెందిన సంస్థల్లో కెనెక్సా, సదర్‌లాండ్, హెచ్‌ఎస్‌బీసీ నగరంలో ఉన్నాయి. హెచ్‌ఎస్‌బీసీ బీపీవో రంగానికే పరిమితంకాగా, కెనెక్సా, సదర్లాండ్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశాయి. వాస్తవానికి కెనెక్సాకి చెందిన భవనంలోనే సదర్‌లాండ్ సంస్థ కొంత భాగం అద్దెకు తీసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దేశీయ ఐటీ దిగ్గజాల్లో (మిగతా 2లో)